Reg. No. 757

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ
ప్రచురింపఁబడుచున్నది.

జానపాడు.

సంపుటము 20 { 1929 సం॥ జనవరి నెల } సంచిక 10

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0   సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0   చందాదారులకు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, కొండారెడ్డిపల్లె.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, జగితాల.
౩ బాకరాజు పరాంకుశరావుదేశాయిగారు. యాదవరం.
౪ రాజసింగుగారు- నెల్లుట్లపాపురసంస్థానముల మేనేజరు- నెల్లుట్ల.
౫ శ్రీమద్వేంకట శేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖుగార్లు, అల్లాదుర్గసంస్థానము.

పోషకులు.

౧ రాజా వెంకటాద్ర్యప్పారావు, బహాదరు జమీందారుగారు-నూజవీడు.
౨ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానెకొండూరు
౩ జాగర్లమూడి కుప్పుస్వామినాయఁడుగారు, కారంచేడు
౪ నెల్లుట్ల నరసింహారావుగారు, జనగాం
౫ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౬ గంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లె.
౭ చారబుడ్డి గత్పారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౮ రాఘవయాంబికా పుస్తక భాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౯ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
౧౦ టి. లక్ష్మణసింగుగారు, జనగాం
౧౧ రాజా మంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి
౧౨ పిసుపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౩ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, కాకినాడ.
౧౪ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, పాకాల.
౧౫ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం
౧౬ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురం,
౧౭ రాజా కందుకూరు సూర్యప్రకాశరావు బహద్దరు, జమీందారుగారు-దేవిడి.
౧౮ సాగుంట కిషన్‌రావు దేశముఖ్ గారు, జగితాల.

సహాయులు

౧ కాసుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట
౨ మెదక్ కిషన్‌రావు దేశముఖుగారు, నల్లపల్లి
౩ బీరకాయల హనుమంతరావు దేశపాండ్యాగారు, రాయగిరి
౪ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి
౫ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, పాపురం.
౬ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౭ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౮ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, చన్గిరాల

అభినవసరస్వతి

సంపుటము	జానపాడు	సంచిక
౨౦	విభవ సం॥ పుష్యమాసము.	౧౦

గోలకొండ.

ఇదియు నొకపత్రిక. రెండుమూడువత్సరములనుండి హైదరాబాదానగరమునఁ బ్రచురింపఁబడుచున్నది. రాజకీయములును సాంఘికములును దేశ్యములును నగువిషయములం దెలిపి నాగరికతలో వెనుకఁబడియున్న నిజామురాష్ట్రపుఁ బ్రజల బుద్ధి వికసింపఁజేయుటయే యీయమ ముఖ్యోద్దేశము. కాని సంఘసంస్కరణము నచ్చినట్లు సనాతనధర్మము నచ్చదు. అందువలననే యాశ్వయుజమాసమం దవిముక్తక్షేత్రమందైన యఖిలభారతవర్షీయబ్రాహ్మణమహాసమ్మేళనము నపహాసించుచు నసత్యముల వెల్లడించినది. బాపనోళ్ళని బ్రాహ్మణులఁ దూలనాడినది. సంస్కృతమునే చచ్చినభాషయన్నది. ఆర్యధర్మంబుల నసహ్యించుకొన్నది. అట్లు రెండువేలమంది పండితులచే మండితంబగు దండిసభ నడచిన తత్త్వమంతయుం దాఱుమాఱుచేసి నిజామురాష్ట్రజనుల నిరుత్సాహులఁజేయుటఁ జూచి వెండియు వీరిమనంబులు సత్యనివేదనమునం జక్కపఱచుటకై యీపత్రిక ఫేరెత్తి యించుకంత వాకుచ్చితి. అంతఁ దత్సంపాదకులగు కే. బాలకృష్ణారెడ్డిగారు లంబాచౌడాయనియుఁ గట్టరనియు నేమోయనియు వారికున్న కలితహాస్యరసంబగు గ్రామ్యభాషాపాండిత్య మంతయు నామెడల నుపయోగించుచుఁ బాపము భాగ్యవంతమైన తమపత్రికయొక్క పుటయెల్ల నింపియున్నవారు. ఇలామరులు నిలాసురులు నను నస్మత్ప్రయుంక్తపదం

బుల కర్తవ్యయమువచ్చుననికూడ నధిక్షేపించినారు. నా కాశీయాత్రలో నాకు నచ్చని ప్రపంచమునంతయు నేను దిట్టితినన్నారు. కాని తమకు నచ్చని ప్రపంచమును దమరు తిట్టకున్నఁ దమ తెరువువచ్చువా రెవ్వరు, నుండరని తత్పత్రికాధిపతి తలంపఁడయ్యె. హైదారాబాదు రాజ్యమును దద్రాజ్యములోని జనులును నాకు నచ్చరని నావ్యాసమునుండి యెన్ని యోపంక్తు లెత్తి చూపించినాఁడు. ఈయన చూపించు టెందులకు ? అం దెందఱో నాపత్రికకును జందాదారు లున్నవారు. వారందఱును జూడవలెనని యే వ్రాసియుంటిని. ఉన్నదోషముల నుగ్గడించితిఁ గాని లేని దొకట్టియు నందు లేదు. ఇంతమాత్రముననే నా కాదేశము నచ్చకుండెననుట పిచ్చిమాట. ధర్మతత్పరతవిషయమై నాకు నచ్చినదే నిజామురాష్ట్రము. చూడుఁడు.

అభినవసరస్వతి ౫ వ సంపుటపు ౧౨ వ సంచిక.

పౌండరీకయజ్ఞవైభవము.

... ... నిజామురాజ్యమున ... జనము చాలవఱకుఁ బూర్వాచారపరాయణమయియే వర్తిలుచున్నయది. అచ్చటిబ్రాహ్మణు లింతవఱకు స్నానదానవిముఖులును సంధ్యాకర్మదూరులును విధవోద్వాహవాదులును శిఖాయజ్ఞోపవీతరహితులును ధృతకవచభోక్తలును గంధాద్యలంకారశూన్యవక్త్రులును నై చండాలాదులు స్పృశించిన వసనములతోడనే భుజించుట లేదు. వైశ్యశూద్రాదులకు బ్రహ్మద్వేష మతిశయింపలేదు - ప్రతిసంఘమందును మహాజనసభలు ప్రత్యబ్దము బయలువెడలలేదు. అట్లుగాక బ్రాహ్మణులు వేదశాస్త్రాదులనే పఠించి యజ్ఞయాగాదు లాచరించుచుఁ బురాణప్రవచనాది స్వవర్ణోచితవృత్తులవలననే కాలముగడపుచుండుటయు వైశ్యశూద్రాదులు వారియం దత్యంతభక్తితత్పరులై తామును స్వవర్ణోచితధర్మములవలననే తత్పోషణభారము వహించి మెలఁగుటయుఁ బ్రచురముగాఁ గన్పట్టుచున్నయది. ... ...

ఇయ్యది ౧౫ యేండ్లనాఁటి స్థితి. ఇంకను వీక్షింపుఁడు.

అభినవసరస్వతి ౧౪ వ సంపుటపు ౧ వ సంచిక.

నాగరఖండకృత్యాది పద్యములు.

సీ॥ వేదశాస్త్రశ్రౌతవిద్యాబ్రాహ్మణావృత
ధర్మపుర్యాదు లెద్దానఁగలవు
ప్రజలు పూర్వాచారపరులౌచు వర్తింతు
రెచట సమాయికవృత్తితోడఁ
బ్రతిమనుష్యునకు దేవబ్రాహ్మణులయెడ
భక్తివిశ్వాసము ల్పరఁగు దేశ
దేశముఖ్ దేశాహి దేశపాండ్యాదుల
ధర్మనిష్ఠయ యదాధారభూత
మెందుఁ జిన్నపెద్దలెల్లరుఁ బరమార్థ
చింతగలిగియుండ్రు స్వాంతములను
నా నిజాము రాజ్య మంతకు హైదరా
బాదు రాజధాని పాపహాని. ౨౦

సీ॥ ఏరాజ్యమందున నింకను జనులకు
హాణవాక్పాండిత్య మమరదయ్యె
నేరాజ్యమందున నింకను దఱచుగా
సంఘసంస్కృతులంచు సాఁగకుండె
నేరాజ్యమందున నింకను ద్విజులు క
ర్మభ్రష్టులగుటకుం బాలుపడరు
ఏరాజ్యమందున నింకను బ్రజకు బ్ర
హ్మద్వేష ముద్భవం బగుటలేదు
ఇంక నేరాజ్యమందున నెల్లజాతు
లొకటిగాఁజేయు మది దీక్ష లూనఁబడవు

అట్టిరాజ్యానకంతకు హైదరాబాద
తాఁ బ్రధానపురంబౌచుఁ దనరు ధాత్రి. ౨౧

సీ॥ స్నానసంధ్యాద్యనుష్ఠానతత్పరులౌచుఁ
బొలుపారుచుండెడి భూసురులును
ఘనమైన జాగీరు లనుభవించుచుఁ జాలఁ
బ్రబలియుండిన రాజబంధువులును
గోటికిం బడగెత్తి గురుదేవభూసుర
వరులఁ బూజించెడి వర్తకులును
అగ్రజాతిసమర్చనాదరమతితోడ
నెసఁగుచుండెడి బ్రాహ్మణేతరులును
భర్తృశుశ్రూషణాసక్తి పరమభక్తి
గలిగి వర్తించు సత్కులకామినులును
గలిగి సంపూర్ణ భోగభాగ్యములతోడ
భాగ్యనగరంబునా హైదరాబాదు వెలఁగు. ౨౨

ఇది యాతేండ్ల నాఁటిస్థితి. ఇందు బ్రిటీషురాజ్యపరిస్థితులు స్పష్టగింపఁబడియుండుటను జూచి నైజాము నాకు నచ్చదని వ్రాసిన వ్రాఁతపై గోలకొండపాలకులు తుడుపువెట్టుదురుగాక. అప్పుడే కాదు. ఇప్పుడును నింగ్లీషురాజ్యమును నేను బొగడియుండలేదు. చెన్నపురిరాజధానిలోని చెడుగులన్నియు నుడివియేయుంటిని. అచ్చటి క్రాపులు కాఫీహోటల్సు సోడాషాపులు మొదలైనవి మనపత్రికాధిపతిగారి కిష్టమేయఁట. కనుకనే వాని నాక్షేపించిన నాదియే చేదస్తమనుచున్నారు. క్రాపులు నేను వర్ణించితినని వెనుకజుట్లు వీరు వర్ణించిరి. అవిగూడ సింగారముగా నుండవఁట. తామునిఁగినది గంగ. తా వలచినది రంభ. ఎవరిమది కెవి రుచించిన నవియే యాచరణీయములు.

అవియే యుత్కృష్టములు. అంతియేకాని వానికి శాస్త్రవిధితోఁ బని లేదు. శ్లో॥ యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః న స సిద్ధి మవాప్నోతి నసుఖం నపరాం గతిం ॥ అట్టి శాస్త్రవిధి ననుసరించి మాటలాడువారికే మా ప్రత్యుత్తరము కాని తక్కటివారి కనవసరము. విధిదూరములైన యాచారములనే నే నాక్షేపించితినిగాని నాకు నచ్చని వానిని గాదు. విధివిహితమనియే వెనుకజుట్లు పెట్టుకొనుచుండిరికాని శృంగారమునకని కాదు. ఈపత్రిక తమాషాలన్నియు గ్రామ్యము లోనే యుండునఁట. ఆగ్రామ్యమున బాపనవారనుటానికి బాపనోళ్లే కావలయునఁట. కనుక నీపత్రికాధిపతిగారికి గ్రామ్యపండితబిరుద మొసంగి యింకమీఁదఁ దన్నామమే వారికి వ్యవహారింతము. గ్రామ్య పండితున కిలామరశబ్దము తప్పుగాఁదోఁచక యొప్పుగా నెటుతోఁచు ను ? ఇంతతప్పుదీసి యిలామరుఁడనియే నన్ను వాడియున్నవాఁడు. అందులకు నా కత్యంతము సంతోషము. ఇలామరుఁడనుగాక నే నింకెవఁడను ? నిజముగా నిలామరుఁడనే. నిజముగా ఛాందసుఁడనే. ఈగ్రామ్యపండితునికిఁ బాశ్చాత్యపండితులపలుకులే పరమప్రమాణ ములు కాని బ్రాహ్మణపండితులవి కావు. బ్రాహ్మణులకుఁ బ్రమా ణములైన శ్రుతిస్మృతిపురాణములన్న నితనికి శ్రుతికటువులు.

ఎంతకటువులుకానిదే యితఁడు పాశ్చాత్యపండితులును లాలా లజపతిరాయిమున్నగు దేశభక్తులును బలికినారని సంస్కృతము చచ్చినభాషయని యనునా! " చచ్చినదికాక బ్రదికినదా ? మనయిలా మరుఁడు తనయింట్లో సంస్కృతమే మాట్లాడుతాడా యేమి '" యని గ్రామ్యపండితుఁడు ప్రశ్నించుచున్నాఁడు. ఇట్లుచూచిన సర్వకాల సర్వావస్థలయందును వ్యవహృతములుగాక యవసరమువచ్చినప్పుడే యగునవి యనేకభాషలున్నవి. భాషలేకాదు; ప్రపంచమేయున్నది. మనగ్రామ్యపండితు మతము ననుసరించిన వాని నన్నిటిని జచ్చినవని

యనవలయును. పాశ్చాత్యపండితులపలుకులు సంస్కృతము వచ్చిన భాషయనుదానికే కాదు మనగ్రామ్యపండితునకుఁ బ్రమాణము. రెండు వేల యేండ్ల నాఁటి కాలమంతయుఁ బశుమయమని యనుటకుఁ గూడ - రెండు వేలయేండ్ల నాఁడే పశుమయమైన నంతకుము న్నెంత కంటె నధోగతినున్నదని యనవలయుఁగదా ! అట్లయిన సృష్ట్యాది నుండియుఁ బాశ్చాత్యపండితులు బయలువెడలువఱకు నందఱును బశువులగుచున్నారు. అట్లు బ్రహ్మవిష్ణుమహేశ్వరులదగ్గఱనుంచి శ్రీకృష్ణాద్యవతారపురుషులదాఁకను శంకరరామానుజాది సన్మత కర్తలదాఁకను వేయేల పాశ్చాత్యపండితులును గ్రామ్యపండితులును దలయెత్తువఱకు నందఱును బశువులగుచుండిరికాన మన మందులకై వందురవలసిన యవసర మెంతమాత్రము లేదు. వాదమున కిట్లంటిని గాని నిజమున కప్పుడేమి యిప్పుడేమి యందఱమును బశువులమే. అట్లు మనము పశువులమే కాకున్నఁ బరమేశ్వరుఁడు పశుపతియెట్లగును ? అభినవసరస్వతి బిచ్చగత్తెయనియుఁ దత్సంపాదకుఁ డేటేట నిజామురాజ్యములో గ్రామాలుతిరిగి ప్రతిచందాదారుదగ్గఱ ౨ రూపాయీల బత్తెము ౩ రూపాయీల చందా వసూలుచేసికొను చున్నాఁడని యేబంధువో చెప్పఁగాఁ దనకుఁ దెలియుచున్నదనియు నీబిచ్చగత్తెపత్రికకా యింతనీల్గుడనియు మనగ్రామ్యపండితుఁడు మఱియొకమాట వ్రాసియున్నవాఁడు. ఇందులకై యేను రోసపడవలసిన యవసర మెంతమాత్రము లేదు. ఏ నిలామరుఁడనే; అందును ఛాందసుఁడను. నావర్ణము వారికిఁ బ్రతిగ్రహమే ముఖ్యజీవిక. భవతి భిక్షాం దేహియని వడుగునాఁడే బయలువెడలితిని. అట్టి నాపత్రిక బిచ్చగత్తె గాక యింకనేమగు ?

బిచ్చగత్తెకా యింతనీల్గుడని పిచ్చిదీర్ఘము తీసినాఁడుకాని గ్రామ్యపండితుఁడు బ్రహ్మర్షులందఱు నెవరు ? భిక్షుకులుగారా ? అట్టిశాపాయుధుల యన్వయమందే యావిర్భవించినది యభినవసర

స్వాతి. అది యనవసరమైన నీల్గుడు నీల్గఁబోదు. అవసరమువచ్చినప్పుడు వెనుకకుఁదీయదు. దానికిఁ గావలసినది సనాతనధర్మము. అదికాపాడుటకే యాకె ప్రయత్నము. ముమ్మాటికిని నేను భిక్షాధికారినే. కాని గ్రామ్యపండితుఁడు లక్షాధికారికాఁబోలు. అంతలక్షాధికారి యందఱివలనను జందాలుతీసికొనియే పత్రిక నేలపంపుచున్నాఁడు ? నిజాము రాష్ట్రము నుద్ధరించుటకుఁగదా నిలఁబెట్టినది తనపత్రిక ? అట్టివాఁడుచితముగానే యేలపంపఁగూడదో. పత్రికకుఁ జందాలు తానును వసూలుచేయుచున్నాఁడు. నేనును వసూలుచేయుచున్నాను. అట్టిచో నాపత్రికయే బిచ్చగత్తె యేలకావలె ? నేను స్వయముగాఁబోయి వసూలుచేసికొనుచున్నాను. తాను బ్రతినిధులద్వారమున వసూలు చేయుచున్నాఁడు. చందాదారులే మణియార్డరుచేయుచున్నారనియు వీపీద్వారమునఁ గైకొనుచున్నాననియు బదులుచెప్పవచ్చునేమో. అట్లు వచ్చుచందాలు మాకును నెన్నియో యున్నయవి. వీపీమణియార్డరులు చెల్లని విదేశపుఁజందాలకే నేను వచ్చుచుండుట. ఇదియునుంగాక యెందఱో నారాక కభిలషించుచుందురు. ఏడాదికొకమాఱైనను దర్శన మిమ్మనుచుందురు. ఏగుపట్ల నెంతయుం బూజించి పనుచుచుందురు. దీనికంతటికిని మన గ్రామ్యపండితుఁడన్నట్లు నే నిలామరుఁడను ఛాందసుఁడను నగుటయే కారణము. "అన్నిటికన్న మిన్న యీక్రిందివాక్యా" లని యేవో కొన్ని కనఁబఱచి "నిజాంరాష్ట్రపు భత్తెముతో పొట్టపెంచుకొని నిజాంరాష్ట్రమునే తిట్టుట యీసంపాదకుని కృతఘ్నతను వెలిబుచ్చుచున్న" దని గ్రామ్యపండితుఁడు గడబిడపెట్టుచున్నాఁడు. నిజాము రాష్ట్రమును నేను దిట్టినది దీవించినది యిదివఱకే కనఁబఱచితిని. ఇప్పటి కెన్నియేండ్లనాఁడో వ్రాసిననావాక్యములలో నిజామురాష్ట్రపు భావిపరిస్థితి సూచింపఁబడినది.

ప్రకృతము బయలువెడలిన పత్రికలయుఁ బండితంమన్యులయు ద్వారమునఁ గార్యరూపమును గైకొనినది. ఆసంగతియే నేను వివరిం

చితిని. నావర్ణధర్మమునుబట్టి నేను భిక్షుకుఁడనే నైయుండ నొక నిజాము రాజ్యపు బత్తెముతోనే పొట్టనింపుకొనవలసిన పనిసక్తి యెన్నటికిని బట్టదు. దేశో విశాలః – ప్రభవో హ్యనంతాః. ఇన్నిటికిని "స్వగృహే పూజ్యతే మూర్ఖః, స్వగ్రామే పూజ్యతే ప్రభుః, స్వదేశే పూజ్యతే రాజా, విద్వాన్ సర్వత్ర పూజ్యతే" అట్లని యనుకొనక మా రాజ్యమున సంపాదించుకొనుచున్నాఁడని యేడ్చిన, నేమిలాభముండెడిని – చేతనైన మా రాజ్యమునఁ దనపతిరికకు వ్యాప్తిగలిగించి సంపాదించుకొనవచ్చును. దాని పేరే గోలకొండ. అన్యరాష్ట్రజుల కద్దానితో నేమిపని ? ఆపేరే యా రాజ్యపువారి యంతరంగముల నాకర్షించుచున్నది. అందలి సార మవగతమైనకొలఁది యందఱకును నన్నిష్టమే యయ్యెడిని. ఆగొడవ మాకేల. గోలకొండ ఘూర్ణిల్లదఁట! కాని నాయట్టి దురహంకారపిశాచపీడితఛాందసుల ఘుర్ఘురములను మట్టుపెట్టుటకై తన ప్రచండశతఘ్నికాజ్వాలలను గ్రక్కఁగలదఁట. అక్కటా ! ఇఁక నేమిగతి ? తాను గోలకొండయే కావున శతఘ్నికలు చాలినన్ని యుండఁబోలును. అట్లని పిచ్చుకపైనా బ్రహ్మాస్త్రము ప్రయోగించుట ? గ్రామ్యపండితునకు భిక్షుకుమీఁదనే యింతకక్షు వహింపవలసివచ్చెఁగాఁబోలు. వహించుఁగాక. శంకరుఁడు భిక్షుకుఁడు– సంయములు భిక్షుకులు – జామదగ్న్యుఁడు భిక్షుకుఁడు. చాణక్యుఁడు భిక్షుకుఁడు. ఈభిక్షుకుఁడును నాతరగతిలోనివాఁడేయని యనుకొనును గాక. ఇట్లు బిచ్చమెత్తుకొనుచునే యీపత్రిక యిరువదేండ్ల దయినది. ఇట్లే యెన్నోపత్రికలచేఁ గ్రక్కించినది. పాపము బాలారిష్టములైనను బరిహరించుకొనని గోలకొండ యిఁకఁ గ్రక్కవలసియున్నది కాఁబోలు.

ఉ॥ మెక్కిన కోపునుం బొలయు ♦ మిక్కుటమై తన డొక్క నుండుటన్
గ్రక్కునొ యేమొ, లేక యిఁకఁ ♦ గ్రక్కెడి దెయ్యది గోలకొండ తాఁ
బొక్కులవ్యాధితోనె యది ♦ పూరిత మయ్యెడ, నట్టిదానికిన్
గ్రక్కులుగూడ నేమిటికిఁ ? ♦ గాలముతీఱ నదొండు చాలదే.

శ్రీ కాశీక్షేత్రమునందు 1928 సం॥ అక్టోబరునెల 29 తేది మొదలు నవంబరునెల 8 వ తేదివఱకు జరిగిన

యఖిలభారతవర్షీయ

బ్రాహ్మణమహాసమ్మేళనమునందు

ధర్మాచార్యు లందఱుఁగలసి చేసిన

ధర్మనిర్ణయము.

ఈ యఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసభాసమ్మేళనమునకు సంబంధించిన విచారసభ నిర్విఘ్నముగాఁ జక్కగా జయప్రదముగా నెఱవేఱినది చూచి మాహృదయము సంతుష్టిచెందినది. ఆయాశాస్త్రములను సమగ్రముగ నెఱింగిన యిట్టిపండితోత్తములందఱునొక్కచోట చేరుట యనునది సామాన్యకార్యముకాదు. ఒక్కచోటఁజేరినను శాస్త్రసంప్రదాయము నతిక్రమింపక శాంతహృదయముతోఁ దొట్రుపాటు లేకుండ ధార్మికచర్చ జరుగుటయే యరుదు. పరమేశ్వరునియొక్క పరిపూర్ణానుగ్రహముచేత జయప్రదముగ విచారసభ జరిగినందులకు సంతసించుచున్నారము. వివిధమతములకు సంబంధించిన ధర్మాచార్యులందఱు నీసభనలంకరించుట చాలసంతోషకార్యము. ఇట్టిదృశ్య మిదివఱ కెన్నడును జరిగియుండలేదు. ఇకజరుగఁబోదు. అఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసమ్మేళనముకూడ వివిధమతాచార్యులందఱి యొక్క యైకమత్యపూర్వకమయిన సమ్మతితో శాస్త్రప్రతిపాదితమైన యథార్థమయిన ధర్మతత్త్వమును బ్రకటించుఁగాక. ఇట్టిధర్మాచరణము వలన నందఱకు శాశ్వతక్షేమము సిద్ధించుఁగాక యని భగవత్స్మరణపూర్వకముగ నాశీర్వాదము నొసంగుచు నీక్రింద స్వనిర్ణయమును బ్రకటించుచున్నారము.

నిర్ణయములు.

౧, ౩. గర్భాష్టమసంవత్సరమునందు స్త్రీలకు వివాహముచేయుట ముఖ్యకాలము. ౯, ౧౦ వ సంవత్సరములు మధ్యమపక్షము. ౧౦సంవత్సరములకుఁ "పైని" ఋతుమతియగుటకు ముందుగలకాలము గౌణపక్షము. రజోదర్శనమయినతర్వాత సర్వథా నింద్యము.

౨. ౮ వ సంవత్సరము మొదలుకొని రజోదర్శనమగువఱకు వివాహముచేయఁగూడదని శాసించుట పరిస్థితి ననుసరించియు సర్వథా యోగ్యముకాదు.

౪. అవివాహితయగు కన్యకకు రజోదర్శనమయినయెడల వృషలి యని చెప్పఁబడునని చెప్పినవచనముల తాత్పర్యమేమనఁగా నట్టిస్త్రీ ధర్మకార్యముల కర్హురాలుకాదని చెప్పుటయే.

౫. అవాంతరశ్రేణులందుఁబరస్పరవివాహము నింద్యము.

౬. మనుయాజ్ఞవల్క్యాదులు ధర్మజ్ఞులు, వారికిని స్వతంత్రముగా నెట్టిధర్మపరివర్తనముచేయుటకు నధికారములేదు.

౭. త్రైవర్ణిక విధవావివాహము; దంపతులవివాహవిచ్ఛేదము సర్వథా నిషిద్ధము.

౮. మ్లేచ్ఛచండాలాదులయొక్క యస్పృశ్యత జాతిననుసరించియుఁ దత్సంసర్గాతిశయముచేతఁ దద్భావాపన్నులకుఁ గర్మముననుసరించియు నేర్పడినది.

౯. ఇప్పటిమ్లేచ్ఛచండాలాదుల కస్పృశ్యతయు, దేవాలయ సభాది ప్రవేశానర్హతయుఁ దద్భాండసంస్పృష్టకూపోదకగ్రహణాయోగ్యతయు ధార్మికదృష్టితో శాస్త్రము శాసించుచున్నది. అదియట్లే యనుసరించి తీరవలయును.

౧౧. మంత్రగ్రహణాదిరూపమయిన భాగవతధర్మదీక్షవలన నీజన్మమునందే యుత్కృష్టజాతి సిద్ధింపఁజాలదు.

౧౧. యవనాదిజాతి జన్మసిద్ధమయినదే.

౧౨. ప్రణవరహితములగు కొన్నిమంత్రముల సకలజాతులకు నుపదేశింపవచ్చును. (ధర్మాచార్యులందఱంగీకరించిరి) విశిష్టవిధిగల కొన్ని మంత్రములనుమాత్రము వదలి తదితరమంత్రములందు మాత్రము పై నియమమును బాటించితీరవలెను. (తేంగలి వైష్ణవసంప్రదాయాచార్యులు.)

౧౩. శూలపాణి నిబంధన గ్రంధకర్త యంగీకరించిన వ్యవస్థానుసారము దేవలస్మృతిని బ్రమాణముగా నంగీకరించుట యుక్తమే.

౧౪. బలాత్కారముచేత మ్లేచ్ఛాదిసంసర్గముగలచోట మన్వాది స్మృత్యుక్తవ్యవస్థననుసరించి త్రివర్షపర్యంతము ప్రాయశ్చిత్తముచేత శుద్ధి శాస్త్రసిద్ధము. బుద్ధిపూర్వకముగ నొకపర్యాయము మ్లేచ్ఛస్త్రీగమనముచేసినను బతితుఁడగుచున్నాఁడు.ఒకపాత్రలో బుద్ధిపూర్వకము గఁగలసి భుజించుట యను గురుతరసంసర్గమును ౨౪ పర్యాయములు చేసినయెడలఁ బతితుఁడగుచున్నాఁడు. ఒకపంక్తిలోఁగూర్చుండి బుద్ధిపూర్వకముగ భుజించుట యను సంసర్గమొక్క సంవత్సరపర్యంతము జరిగినయెడలఁ బతితుఁడగుచున్నాఁడు. (పతితుఁడనఁగాఁ బ్రాయశ్చిత్తమొనర్చినను శిష్టవ్యవహారమున కర్హుఁడుకాఁజాలఁడని తాత్పర్యము.)

౧౫. పూర్వోక్తస్థలములయందు నిర్ణయించిన కాలమునకుఁదర్వాతఁబ్రాయశ్చిత్తమొనర్చినను శిష్టవ్యవహారమున కర్హతలేదు. అట్లే విదేశయాత్రచేసి వచ్చినవారికిని బ్రాయశ్చిత్తమొనర్చినను శిష్టవ్యవహారార్హతలేదు.

౧౬. వ్రాత్యసంస్కారము త్రిపురుషపర్యంత మాచరించుట ప్రశస్తము.

౧౭. చాతుర్వర్ణ్యము జన్మసిద్ధమేగాని తజ్జన్మసంబంధి కర్మకృతము కాదు.

—• మధ్యవర్తిపండితుల తీర్మానములు •—

మంచివరుఁడు తటస్థించినచో నెనిమిదేండ్లకులోపలనే స్త్రీలకు వివాహము జరుగవచ్చును. కాని సంఘహితదృష్టితో సంఘ మెనిమి దేండ్లకుఁబూర్వము చేయఁగూడదని నియమించు నెడల శాస్త్రమునకు విరోధింపకుండుటవలన నంగీకరింపవచ్చునని మహాసమ్మేళనవిచారసభ యందుఁ జేరిన యెల్లరతోపాటు మేమును జెప్పుచున్నవారము.

శ్లో॥ వివాహో హ్యష్టవర్షాయాః కన్యాయాశ్చ ప్రశస్యతే। సర్వేషామేవ దానానా మేకజన్మానుగం ఫలం॥ హాటకగృహాగారీణాం సప్తజన్మానుగం ఫలం ॥ అష్టవర్షా భవేద్గౌరీ ॥ ఈమొదలగు ప్రమాణముల ననుసరించి యెనిమిదవయేటఁజేసిన కన్యాదానము విశేష ఫలప్రద మగుటవలనను స్త్రీలవివాహ ముపనయనస్థానాపన్నమగుటచే నుపనయనమందు బ్రాహ్మణుల కష్టమవర్షము ముఖ్యకాల మగుటవలనను ' అత ఊర్ధ్వం రజస్వలా ' యను వచనము సర్వవర్ణములయందును బదియేండ్లకుఁబైని బెండ్లికి ముఖ్యకాలము కాదని నిషేధించుటవలనను బ్రాహ్మణకన్యలకుఁ బదియేండ్లలోపలఁ బెండ్లి చేయఁగూడదని నియమించుటకు మే మొప్పుకొనము. క్షత్రియాదులకుఁ బదిసంవత్సరములకు ముం దుపనయనము లేకుండుటచే సంఘహితదృష్టితోఁ దత్తత్సాంఘికులు గూడి పదియేండ్లకులోపలఁ బెండ్లి చేయఁగూడదని నియమించుట విరుద్ధముకాదని తలంచెదము. శూద్రులవిషయమై కూడ నిదియే వ్యవస్థ. పదియేండ్లు దాఁటినతరువాతి విషయములో నెక్కడనోయున్న ' ద్వాదశే వృషలీ స్మృతా ' యనువచనము పండ్రెండవ యేట వృషలియగునని బోధించినను రజోదర్శనమే వృషలీత్వప్రయోజక మగుటవలన ౧౦ యేండ్లుదాఁటిన తర్వాత సమర్తయగులోపల ముఖ్యకాల మతిక్రమించినందులకుఁ జేయవలసిన ప్రాయశ్చిత్తము చేసి యాపత్తున వివాహము చేయునది.

సమర్తాడినతరువాతఁగూడఁ బెండ్లికాని బ్రాహ్మణకన్యలు ప్రాయశ్చిత్తముచేసినప్పటికిని సంఘమునఁ జేర్చుకొనఁదగరని రాజేశ్వర శాస్త్రిప్రభృతుల మతము. అందు మూఁడేండ్లలోపలఁ గృతప్రాయశ్చిత్తలైనను జేర్చుకొనఁదగరని మల్లాది రామకృష్ణశాస్త్రిప్రభృతుల మతము. తండ్రిచెప్పినను మూఁడేండ్లలోపలఁ బెండ్లాడనొల్లని పిల్లకుఁ బ్రాయశ్చిత్త మాచరించియుఁ జేర్చుకొనరాదనియుఁ బితృదోషముచే వివాహిత గానిదానికిఁ బాపముమాత్రమే కాని వృషలీత్వ మాపాదింపదనియు వత్సరత్రయానంతరముగూడ వివాహితగానిదానికిఁ బ్రాప్తించిన వృషలీత్వము ప్రాయశ్చిత్తముచేఁగూడ నివృత్తముగాదనియు రాజేశ్వర శాస్త్రిప్రభృతు లందురు. వంగీయులు పితృదోషముచే వివాహితకాని దానికి సాధారణపాపమే యనియు సాహసించి స్వయముగానే పరిణయమొల్లని దానికి వృషలీత్వము ప్రాప్తించుననియుఁ బ్రాప్తించినను బ్రాయశ్చిత్తముచేసి సంఘమునఁ జేర్చుకొనవచ్చుననియుఁ బరిత్యజింపవలసినది సర్వథా వివాహమునకు విముఖురాలగు కన్యనే యనియుఁ జెప్పుచున్నవారు. మహామహోపాధ్యాయ తాతాసుబ్బారాయ శాస్త్రిగారును వింధ్యేశ్వరీప్రసాద శాస్త్రిగారును దీనినే యంగీకరించిరి. ప్రాయశ్చిత్తమందు గురులఘువ్యవస్థకుఁ గూడ సుబ్బారాయశాస్త్రిగారిష్టపడిరి. క్షత్రియవిషయమునమాత్రము స్వయంవరమున కభ్యనుజ్ఞయుండుటవలన ఋతుదర్శనప్రయుక్తవృషలీత్వమును బ్రాయశ్చిత్తముచే నివర్తింపఁజేసి సంఘమునఁ జేర్చుకొనవచ్చునని యందఱిచేతను నంగీకృతము.

సకలసమ్మతములను జక్కఁగం జర్చించి మేమిట్లు నిర్ణయించుచున్నవారము. ధర్మశాస్త్రములలో ఋతుమతీవివాహము సర్వథా నిందితమైయున్నది. ఆపత్సమయమం దట్టి ఋతుమతికిఁగూడఁ బ్రాయశ్చిత్తపూర్వకముగాఁ బరిణయము చేయవచ్చునని కొన్నిస్మృతు లనుజ్ఞ

యిచ్చుచున్నవి. కాని యదియే వ్యాజముగాఁ గైకొని రజస్వల యగుటకుఁ బూర్వము వివాహముసేయ వీలున్నవారుగూడ నీమార్గ మవలంబింపఁగూడదు. ఈమార్గ మత్యంతాపద్విషయము. ఆపత్స మయమం దల్పత్వమహత్త్వనిర్ణయము తత్తత్సంఘమే చేసికొన వలయును. సంఘమునఁ జేర్చుకొనువిషయమునఁ దత్తత్కులాచారమే ప్రమాణము. ఋతుదర్శనానంతరము సర్వవిఘ్నముల సాహసించి పెండ్లాడనొల్లని పిల్లను విడిచిపెట్టవలసినదే.

అవాంతరశ్రేణీవివాహవిషయమై కులపరీక్షణ మావశ్యక మగుటవలనను స్కాందార్గత సహ్యాద్రిఖండమం దవాంతరజాతిరక్షణ మవశ్యమని ప్రతిపాదింపఁబడుటవలనను సహ్యాద్రిఖండము ప్రమా ణముకాదను వాద మయుక్తమగుటవలనను నాగరఖండమం దాఁబో తున కేదైనవాఁడైనను నాగరబ్రాహ్మణకన్యను నాగరబ్రాహ్మణునకే యీవలయునని వ్యవస్థచేయఁబడుటవలనను నగతిక పక్షమున సంఘాను మతిచే సన్నికృష్టతమమును సమానాచారశీలమును నగు నవాంతర శ్రేణితో వివాహము కర్తవ్యమైనను గతిగలిగినపుడు తత్తచ్ఛ్రేణీ సంబంధమును బరిత్యజింపకుండుటయు గత్యంతరాభావమందైనను దూరస్థమైన యొండుతెగతో సంబంధము సేయుటయు శాస్త్రాచారముల రెంటికిని నభిమతము.

౧ విరూపాక్షశాస్త్రి	౪ చండీదాసతర్కతీర్థులు. నవద్వీపము
౨ డి. శ్రీనివాసాచార్యులు	౫ దేవశిఖామణి రామానుజాచార్యులు
3 శ్రీ శివనాథజ్ఞులు	పూర్వోత్తరమీమాంసాభూషణులు

విచారార్థమై నాకొసంగిన ౫ ప్రశ్నలలోను బ్రథమచతుర్థ ములకుఁ దప్పఁ దక్కినవానికిఁ బైనిర్ణయములే మదభిమతములు. మొదటిప్రశ్నమం దెనిమిదేండ్లుమొదలుకొని రజస్వలయగులోపలి పరిణయము యుక్తము. ౪ వ ప్రశ్నములో వృషలిని ప్రాయశ్చిత్తా నంతరము సంఘమునఁ జేర్చుకొనవచ్చును.

ద. వ. నందకిశోర.

ఆనందాశ్రమ ముద్రితమైన దేవలస్మృతి సంపూర్ణమా త్రుటితమా యని సంశయగ్రస్తమగుటవలన శూలపాణినిబంధ వ్యవస్థచేఁ బ్రామాణ్య మంగీకృతము.

కోరకుండనైనను ౪ర సారులు మ్లేచ్ఛులతో నేకపాత్రభోజనాదిరూప గురుతరసంసర్గము చేసినవారిని బ్రాయశ్చిత్త మొనర్చియైననుగలుపుకొనఁగూడదు. అట్టిసంసర్గ మిష్టపూర్వకము గానే కావించిన ౨ర సారులకే ప్రాయశ్చిత్తము చేసినను పనికిరారు. సపంక్తిభోజనాదిరూప లఘుభోజన సంసర్గము కోరకుండ సంభవించినచో సంవత్సరమునకును గోరియే కావించిన ౬ మాసములకును బరిత్యాజ్యులు. బుద్ధిపూర్వకముగా నొకసారి మ్లేచ్ఛస్త్రీగమనము చేసినవాఁడును నబుద్ధిపూర్వకముగా ౨ వారములు చేసినవాఁడును సంఘబాహ్యులు. మ్లేచ్ఛులు బలాత్కారముగా దాస్యముచేయించుకొన్న విషయములో శూలపాణి యుదాహరించిన దేవలవచనములకు స్మార్త భట్టాచార్యులు వడుగుగాని యెనిమి దేండ్లలోపలి కుఱ్ఱవాండ్రని వ్యవస్థచేసిరి. వారైనను నాలుగేండ్లకు మించిచేసిన మ్లేచ్ఛ సంసర్గమునఁ బతితులే యయ్యెదరు. ఇదిగూడ "తత్స్త్రీణాంచ తథాసంగ" యనుచోట సంగపదమున సల్లాపాది లఘుసంసర్గమే వివక్షింపఁబడినదని యంగీకరించి తత్స్త్రీగమనమందైన " సవర్ణాన్యాంగనా దుష్టా స్సంసర్గ శ్శోధితైరపి " యను కలివర్జ్యప్రకరణానుసారమునఁ దత్పూర్వముగూడ నవ్యవహార్యత యే. కాదేని "సంవత్సరేణ పతతి" యను దానిననుసరించి బలాత్కారితస్థలమున మయూఖాది నిబంధకార సమ్మతాకామకృత ప్రాయశ్చిత్తయోజనముచే సంవత్సరపర్యంతము బలాత్కృతిచే మ్లేచ్ఛదాస్యము చేయింపఁబడినప్పుడు పండ్రెండు సంవత్సరములు ప్రాయశ్చిత్తము - పైని పతితత్వవిముక్తియు- అట్టి మ్లేచ్ఛదాస్యము వత్సరద్వయాధికకాలము చేయుట తటస్థించినప్పుడు చతుర్వింశతివార్షిక

మైన ప్రాయశ్చిత్తము సల్పవలసియుండును. “అథ పతితా స్సము వసాయ ధర్మాం శ్చరేయుః” అను బౌధాయనసూత్రమున నంద పండితా ద్యుక్తవ్యవస్థానుసారముగా వేఱుగానుంచి స్వధర్మానుష్ఠానమును జరిపింపవచ్చును. వత్సరచతుష్టయాధిక కాలకృతబలాత్కార మ్లేచ్ఛదాస్యవిషయమున “సంవత్సరైశ్చతుర్భిశ్చ తద్భావంసోధిగచ్ఛతి, ప్రాసో నవిద్యతే తస్య ప్రాయశ్చిత్తై ర్దురాత్మన” యను దేవలవచనము ననుసరించి ప్రాయశ్చిత్తమును లేదు. పతితత్వవిముక్తియును గాదు. వేఱుగానుండి స్వధర్మము ననుష్ఠించుటకును నధికారి కాఁడు. భాగవతాది ధర్మానుష్ఠానమునకు మాత్రము పాత్రుఁడయ్యెడిని. పైనిజెప్పఁబడిన వ్యవస్థ కంతటికిని “చతుర్థే నాస్తి నిష్కృతిః” అనువచన ముపోద్బలకము. ౨౦ సంవత్సరములు మ్లేచ్ఛసంసర్గము చేసినవాఁడైనను జాంద్రాయణద్వయముసల్పి సంఘమునఁ జేరవచ్చుననునది “మ్లేచ్ఛై స్సహోషిత” యను నుపక్రమమునఁ గేవల సహవాసపరమేకాని తదధికసంసర్గపరము కాదు. స్త్రీలవిషయములో దేవలుఁడు గర్భోత్పత్త్యనంతరముగూడఁ బ్రాయశ్చిత్తముచేసి సంఘమునఁ జేర్చుకొనవచ్చు చెప్పియున్నను “బలాద్దాసీకృతా నారీ” యనునది మొదలుకొని “గర్భే నని స్త్రీణాం పరిత్యాగ” యనువఱకు నున్న హేమాద్రికృత చతుర్వర్గ చింతామణిలోని మార్కండేయవచనములను బట్టి యది వైకల్పికము. వైకల్పికమేకాదు. “బలాత్కారాదిదుష్టస్త్రీసంగ్రహో విధినోదిత” యని కలివర్జ్యప్రకరణమునఁ గథితమైయుండుటచే గర్భోత్పత్త్యనంతరముగూడఁ బ్రాయశ్చిత్తాచరణపూర్వకముగా స్త్రీని సంఘమునఁ జేర్చుకొనవచ్చుననియున్న దేవలవచనము కలిభిన్నవిషయమేయని సిద్ధాంతితము. ఇఁక మ్లేచ్ఛసంసర్గ మొకసంవత్సరము చేసినవారికిని నంతకెక్కువకాలము చేసినవారికిని బ్రాయశ్చిత్తవిషయమునఁగాని సంఘమునఁ జేర్చుకొనువిషయమునఁగాని యైకరూప్యమా వైరూ

ష్యమా యను విషయమున వైరూప్యమనియే మాయభిప్రాయము.

౧ హోధీ భాయిశాస్త్రి - హరిశంకరాత్మజుఁడు - మహామహోపాధ్యాయుఁడు

౨ దుర్గాచరణసాంఖ్యవేదాంతతీర్థులు - మహామహోపాధ్యాయులు

3 మైథిలమార్కండేయమిశ్రులు

౪ భట్ట రమానాథదేవర్షి - శుద్ధాద్వైతభూషణులు

౫ నాగేశ్వరశాస్త్రి - ధారవాడ - తర్కవిద్వాంసుఁడు - విద్యాలంకారుఁడు

చండాలు రస్పృశ్యులనియు దేవాలయాదులయం దప్రవేశ్యులనియు స్మృతివచనములచే నిశ్చయించుచున్నవారము. అట్లు వారు మ్లేచ్ఛయవనాదులకంటె నికృష్టులని ప్రమాణములచేతనే మే మంగీకరింపము.

౧ బాలశాస్త్రి - హరిశాస్త్రిభట్ట - ఇందూరకర

౨ ముక్తినాథమిశ్రులు - ద్వారభంగాస్థ రమేశ్వరలతావిద్యాలయాధ్యాపకులు

3 రడ్డీ రంగాచార్యులు

౪ ఆశుతోష దేవశర్మ - స్మృతిరత్నము

౫ కమలకృష్ణస్మృతితీర్థులు - భట్టపల్లి

చండాలుల గ్రామాంతర్నివాసమును దేవాలయప్రవేశమును స్పర్శయు శాస్త్రనిషిద్ధములు - మ్లేచ్ఛులు వాస్తవమునకు గుణమునుండియు ధర్మమునుండియుఁ జండాలురకన్న నికృష్టులైనను మహాభాష్యమం దనిరవసితశూద్రులలోఁ బరిగణింపఁబడుటవలనను నాగమములలోఁ జండాలురకంటె దేవాలయప్రాకారముల సన్నికృష్టకక్ష్యం బ్రవేశించుట కభ్యనుజ్ఞ యీఁబడుటవలనను జండాలురకును వీరికిని గొంచెము తారతమ్య మున్నదని తలంచుచున్నవాఁడను. ఇప్పటి యవనులలో శుద్ధులెవరో చాండాలాదులయందుఁ బుట్టినవారెవరో తెలిసికొనుటకు శక్యముకాదు. తత్సాంకర్య మెఱుంగఁబడినచోఁ బూర్వజాత్యనురూపమైన వ్యవస్థ యంగీకరణీయము.

పండితప్రవర మల్లాది రామకృష్ణశాస్త్రి - అమరావతి

సావిత్రీభ్రష్టులకుఁ జతుర్థపురుషపర్యంతమే వ్రాత్యస్తోమముతో శుద్ధి - తరువాతివారికి లేదు.

విధవావివాహము సర్వథా ధర్మశాస్త్రవిరుద్ధము.

మ్లేచ్ఛచండాలాదులకుఁ గూపంబునఁగాని యల్పజలాశయాదులంగాని జలగ్రహణాదులయం దధికారము లేదు.

శ్రుతిస్మృతుల ననుసరించియుండువా రెవరైనను స్వయముగా ధర్మముల మార్పు చేయుటకు శక్తులుగారు.

౧ బాలశాస్త్రి - హరిశాస్త్రిభట్ట
౨ రడ్డీ రంగాచార్యులు
3 ముక్తినాథమిశ్రులు
౪ మల్లాది రామకృష్ణశాస్త్రి మహాగ్నిచిత్

భాగవతధర్మదీక్షచే జాతియం దుత్కృష్టులు కాఁజాలరు భావోత్కర్షము ప్రాప్తించెడిని.

యవనాదిజాతి జన్మసిద్ధమే.

భాగవతధర్మదీక్షఁబూనుటకు జాతి కొన్నియెడలఁ బ్రతిబంధకమును గొన్నియెడల నప్రతిబంధకమును నగుచున్నది.

మంత్రమహోదధి ౨౪ వ తరంగములో "త్ర్యర్ణమేకాక్షరోనుష్టుప్ త్రివిధో నరకేసరీత్యాదివచనములచేఁ గొన్నిమంత్రముల నే పరిగణించి వర్ణత్రయాయ దాతవ్యా ఏతే శూద్రాయ నోబుధైః" మొదలైనవానిచేఁ దత్తద్వర్ణవిశేషముల కధికారానధికారములఁ గనఁబఱచి "ఛిన్నమస్తాచ మాతంగీ త్రిపురా కాలికాశివః, లఘుశ్యామా కాలరాత్రి ర్గోపాలో జానకీపతిః, ఉగ్రతారా భైరవశ్చ దేయా వర్ణచతుష్టయే, మృగీదృశాం విశేషేణ మంత్రా ఏతే సుసిద్ధిదాః, బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యాశ్శూద్రా నార్యోధికారిణ" అనువానిచే స్త్రీశూద్రులకును గొన్నిమంత్రములయం దధికార మొసంగఁబడియున్నయది.

స్త్రీశూద్రులకు శివమంత్రరామమంత్రవిషయమున "నమోంతేన శివేనైవ స్త్రీణాం పూజా విధీయతే, విరక్తానాంచ శూద్రాణామేవ పూజా పరికీర్తితా" యని సూతసంహితయందు విశేషము ప్రదర్శింపఁబడియె. మాధవీయమగు తద్వ్యాఖ్యానమున పేర్కొనఁడు "బ్రహ్మచారీ గృహస్థశ్చ వానప్రస్థశ్చ భిక్షుకః, సదోంనమశ్శివాయేతి శివమంత్రం సమాశ్రయేత్, పంచాక్షర స్సప్రణవో ద్విజరాజ్ఞో ర్విధీయతే, విట్శూద్రజన్మనాంవాపి స్త్రీణాం నిర్బీజపవహి, సబీజ స్సస్వరస్సామ్యో విప్రక్షత్రియయోర్ద్వయోః, నేతరేషామితీశాన స్స్వయమేవాహ శంకరః, దుర్వృత్తో వృత్తిహీనోవా పతితోథాంత్యజోపివా, జపేత్పంచాక్షరీం విద్యాం జపే నైవాప్నుయాచ్ఛివం" మొదలగువచనములు చెప్పియున్నవాఁడు. రామమంత్రవిషయమున శూద్రికమలాకరమందగ స్త్యసంహితలో, శుచిర్బ్రహ్మహా షడ్వర్ణం స్మృతిర్వర్ణద్వయాత్మకం, షడ్వర్ణంబ్రాహ్మణాదీనాం త్రయాణాం యద్ద్వివర్ణకం, తన్యేషాం ద్వైశికేన వక్తవ్యం తారకం పరం, శుచివ్రతతమాశ్శూద్రా ధార్మికా ద్విజసేవకాః, స్త్రియశ్చ పతివ్రతా శ్చాన్యే ప్రతిలోమానులోమజాః, లోకా శ్చండాలపర్యంతం సర్వే హ్యత్రాధికారిణః, అను వచనములు గలవు. అత్రియనుదానికి రామమంత్రమందని యర్థము. ఇత్యాదిగ్రంథ పర్యాలోచనచే శూద్రాదులకు నారాయణాష్టాక్షరాదులైన కొన్నిటియందును ప్రణవరహితములైన కొన్నిమంత్రములందే యధికారము.

౧ విరూపాక్షశాస్త్రి
౨ తాతా సుబ్బారాయశాస్త్రి
3 దేవకీనందనశాస్త్రి, దర్శనాలంకార
౪ నీలాంబరఝూ - తర్కతీర్థ

" నేటికాలపుఁ గవిత్వము "

ఆంధ్రభాషాభిమాని సోదరులారా !

ఉమాకాంత విద్యాశేఖరులవారి "నేటికాలపుఁ గవిత్వము" ను దానిపైనను వారిచర్యలపైనను గావింపఁబడిన విమర్శనములను గాంచఁగల్గితిని. (అభినవసరస్వతి, యాగస్టుసంచికయందుఁ గొంత విమర్శనమున్నది) అందుపై నాకుఁదోఁచిన యభిప్రాయములను వ్రాయ సాహసించి సందులకు నన్ను మన్నింతురుగాక !

ముందుగా నొక చిన్న మనవి. ఒకప్పుడు మేము జాతిమతముల విషయమై వివాదపడుచుండ మా తాతగారు రెండుదాహరణములిచ్చి మావివాద విచ్ఛేదము జేసిరి. అవి యిచట వ్రాయు టనవసరమని నాకుఁ దోఁపనందున నుదాహరించు చున్నాఁడను.

"1 .... నాయనలారా ! నేను జెప్పెసంగతులు బాగుగ గమనింపుడు ఈ ముసలివానిపై కోపము బూనకుడు ! ఒకడు 'మనము పూర్వులకన్న ఘనులము. పూర్వులందరు వస్త్రధారణ మొనరించిరి. మనమూ నాపనియే జేయుచున్నారము. అప్పటికి మనగొప్పేమున్నది? వారు వివేకములేక వస్త్రములుధరించిరి. మనమో? వివేకవంతులముగాన వస్త్రవిసర్జన మొనరించి మొండిమొలలతో తిరుగుదాము. మనఘనత్వ మప్పటికి బోధపడగలదు' అని యన్నాడనుకొండి ! ఇది మీకెటులున్నది? వినుటకైనను బాగుగ యున్నదా ?

11 ఇంకొకటి: మరియొకడు 'పుల్లయ్యా ! ఇటువిను ! పూర్వులు విషయము తెలిసికొనక జ్ఞానరహితులై జారత్వము కూడదని గ్రంథములలో వ్రాసినారురా ! మనమో వారికన్న నెన్నియో రెట్లు గొప్ప ! బుద్ధిలోను, జ్ఞానములోను, అన్నిటిలోను. ఏమి ! అవునా ! కాదా ! గనుక జారత్వమే మంచిదని నాఘనమైనబుద్ధికి తోస్తూయున్నదిరా ! ఇదియే ముఖ్యధర్మమనియు విధియనియు స్థాపిస్తామురా ? ఇదిగొప్ప సంస్కరణగాదా ! యని చెప్పినాడనుకొండి. ఇదేల్లాగున్నది ! పలుకరేమి ?........."

నాబుద్ధికిఁ బ్రస్తుతవిషయమును నిట్లే యున్నదని మనవి చేయుచున్నాను. (సశేషము.)

బాలకవి జి. వి. సుబ్బయ్య శర్మ.

వానివదలువాని వత్సరకృతమైనయఘము వదలిపోవుననుచుమున్ను
జేయిరెత్తిచెప్పె స్వాయంభువుండైనమనువు శౌనకాదిమానులార ! ౪౭౧

సీ॥ కంచు వివర్జించి కనునదా వాజపేయాతిరాత్రంబుల యధికఫలము.
నక్షారలవణాశియగు మహీసురుచేత నఖిలపూర్తములు చేయఁబడినట్లె.
స్వాహాంతవైష్ణవసన్మంత్రములఁ దిలాక్షతలు వేల్చినఁ గాఁడు జాడ్యయుతుఁడు
స్నాతుఁడై వైకుంఠసన్నిధిఁ బురుషసూక్తముపఠించిన బుద్ధి తద్దపెరుఁగు.
మఱియు వార్షిక తచ్చాతుర్మాసములును సఫలమొసఁగ మానిరై చక్రహస్తు
నూటయెనిమిదిసారులు నూటిగాను వలగొనినవాని కొలయ దేకొలయు నేని. ౪౭౨

సీ॥ మేదినీసురులకు మృష్టాన్నమిడువాఁడు పొందు నగ్నిష్టోమపుణ్ ఫలంబు
హరిమందిరాచరితామ్నాయపాఠుండు విద్వద్వరిష్ఠుఁడై వెలయఁగల్గుఁ
గటివేల్పుగుడిఁ గృతగానన్నృత్యనిమిల సవిసేయుదురు దివి నప్సరసలు
అమరవాళ్చరితగీతాదికుండగువాఁడు గంధర్వభావంబు గాంచితీరు.
వార్షికంబులగుచు వఱలు నాల్నెలలందొ కడకు నొక్క కార్తికంబునందొ
పట్టఁదగు నరుండు ప్రాగుక్తనియమముల్ చేతనైన మానిసింహులార !

వ॥ అట్లుపట్టినను నిహపరార్థులగు విష్ణుభక్తులు కార్తికపూర్ణిమనాఁ డవి
కావించునది. ౪౭౪

సీ॥ అగ్నిసాక్షిగఁ బెండ్లియాడిన స్త్రీనేని కలియకుండుట మేలు కార్తికమున.
హుతశేషమైన యత్యుత్తమామిషమేని కడకుఁద్రోయుట మేలు కార్తికమునఁ
బ్రకరణాంతర ముఖ్యభావ్యముండనమేని కావించుకొనమి మేలు కార్తికమున.
లాజాదికాత్యంతలఘుపదార్థంబేని క్రిమ్మఱఁదినమి మేలు కార్తికమునఁ.
గంచు వాడుకొనమి మేలు కార్తికమున. శూద్రరస మానకునికి మేలు కార్తికమునఁ
గార్తికంబున వీని త్యాగంబుసేయ నబ్బుఁ బూర్వోక్త సకల నియమఫలంబు.

వ॥ కార్తికమాసంబున జలశాయిదేవు ప్రాసాదంబుమీఁది కలశంబున దీపంబు
పెట్టువానికిఁ గాంస్యాది షట్పదార్థత్యాగంబునఁగలుగు ఫలంబు చేకూరెడి. శుభార్థులు
సుప్రాప్యంబును నిష్టతమంబును నైన దేనికేని చాతుర్మాస్యంబున నేమంబును బూను
నది. నియమసమాప్త్యనంతర మదియే యవనీసురున కర్పించునది. శక్తికొలఁది నియమంబు
చరించుటయు ఫలంబు సిద్ధించు. జపమో వ్రతమో నియమమో లేక చతుర్మాసంబులు
గడపిన మూర్ఖుండు జీవించియు మృతుండు. కాకయవలుం దిలారణ్యంబులుం బోలె
నమ్మానవులు నామమాత్రప్రసిద్ధులుకానఁ గడంకమైఁ గార్తికంబునఁ గొలఁదిపాటిదై

నను నేదో యొకనేమంబు పట్టవలయు. సమాహితుండై నిత్యంబును దీనిఁ జదివినను
విన్నను జాతుర్మాసీకృతపాతకంబున సంత్యక్తుఁడగు." ౪౨౬

—♦ చాతుర్మాస్య మాహాత్మ్యము. ♦—

కం॥ అనియిట్టులన మును లాతనిఁ గని చాతుర్మాస్యవ్రతము కడవెళ్ళఁ ద్వాదా
ననమునసుండి వినఁగ మా మనముల జనియించెఁ గోర్కి మహనీయతమా! ౪౨౭

తే॥ కాన నగ్గలంబు కరుణించి దాని సవిస్తరముగ మాకు వినుచుమయ్య.
త్వద్వచోమృతంబు ద్రావంగ మఱియింత గలిగె శ్రద్ధ" యనుడుఁ గథకుఁడంత

వ॥ మునులారా! చాతుర్మాస్యవ్రతమహత్త్వంబు విస్తరించియే మీముందఱ
వచించెద. నందఱును వినుండు. తొల్లి నారదుండు బ్రహ్మముఖంబున నానావ్రత
విధానంబు విని. ౪౨౮

ఆ॥ "దేవ! వింటిఁ బెక్కుతీరులవ్రతములం ద్వన్ముఖమునఁ గాని తనివితీఱ.
దీఁక దయఁగ వచింపు మిపుడు చాతుర్మాస్యవ్రతము. నాలకింప వాంఛవొడమె"

వ॥ అనియడుగుటయు బ్రహ్మదేవుం డిట్లనియె.

క॥ "విను చాతుర్మాస్యవ్రత మనఘా! వాక్రుత్తు. దీని నధికశ్రద్ధఁగ.
విను భరతఖండమందలి జనులకు మోక్షంబు సులభసాధ్యం బగుఁబో. ౪౩౧

క॥ భగవంతుండగువిష్ణుం డగు మోక్షప్రదుఁడు. ఘోరమగు సంసృతి దాఁ
టఁగ నౌక. యతని స్మరణము విగతాఘులఁజేయు జనుల వేలుపుజోగి! ౪౩౨

సీ॥ బహుపుణ్యములఁగాని పడయంగరానిది మానవజన్మంబు మహీతలమున.
నందులోఁగూడ బ్రాహ్మణుఁడయిపుట్టుట యత్యంతదుర్లభం బరసిచూడ.
బ్రహ్మత్వసంసిద్ధి పడసినప్పటికిని గరుణాయుతుండౌట కష్టతమము.
సహకరుణునకేని సత్సహవాసంబు దొరకుట మఱియును దుర్లభంబు.
అట్టిసజ్జనసహవాస మమరకున్న విష్ణుభక్తి జనింపదు. విష్ణుభక్తి
లేనివాఁడు వ్రతంబుల లెక్కసేయఁ. డవ్వి కరణీయములు సదా యాత్మజాత!

క॥ చాతుర్మాస్యంబున నోతాతా! విష్ణువ్రతంబు తద్దయు శుభ. మీ
చాతుర్మాస్యంబున వ్రతియై తోఁపనివాని పుణ్యమంతయు వృథయౌ. ౪౩౪

క॥ చాతుర్మాస్యంబు సమాయాతముకాఁ బుణ్యదేవతాయతనంబుల్
భూతములగు తీర్థములుం బీతాంబరు నాశ్రయించుఁ బృథుదానములున్.

క॥ చాతుర్మాస్యంబున హరి కాతతమగుభక్తి మ్రొక్క యావజ్జీవం
బాతనికిఁ బ్రీతులై సుర లోతనయా! వరములిచ్చుచుందురు చుమ్మీ. ౪౩౬

ఆ॥ మనుజులగుచుఁబుట్టి మహిని చాతుర్మాస్యమునకు విముఖులైన మూఢతముల
కాయములను జేరుఁ గలుష సహస్రముల్. సంశయంబువలదు సంయమీంద్ర!
క॥ మానవతయె దుర్లభ. మామానవతను విష్ణుభక్తి మఱిదుర్లభ. మో
మానీ! చాతుర్మాస్యములోనే యది యున్న నున్నె లోప మ్మింకహో!
క॥ చాతుర్మాస్యంబునఁదాఁ బ్రాతఃకాలంబునందె బహుభక్తిని సు
స్నాతుఁడగువాఁడు సకలఖ్యాతక్రతుఫలమువొంది క్రాలు దివమునన్. ౪౮౯
క॥ చాతుర్మాస్యంబునఁజని పూతజలంబగు తటాకమునవో నదినో
ప్రీతిం గూపంబుననో స్నాతుఁడు కా నపుడ యడఁగు సకలాఘములున్. ౪౯౦
ఆ॥ పుష్కరప్రయాగపూర్వంబులగు మహాస్థలములందు నెందొ శ్రద్ధనరిగి
హరిశయించియుండునట్టి చాతుర్మాస్యమున మునుంగఁ బుణ్యమునకు మితియె
క॥ రేవ తొలిసంద్రమునఁబడు తావు రవిక్షేత్ర. మచ్చటం జాతుర్మా
స్యావసరపు టొకదినమే సేవాఁడు మునుంగు వాని నెనయవు దోసఁగుల్. ౪౯౨
తే॥ నర్మదానదిలో మూఁడునాళ్లు లేగి చక్రి నిదురించునెడల సుస్నాతులైన
ప్రజల పాతకములు పటాపంచలగును. నారదమునీంద్ర! వింటె తన్మహిమ మహహ!
క॥ గోదావరి దిగి ప్రజ సూర్యోదయమున నొక్కపక్ష మెుగి నాడెడివో
భేదించి కర్మజంబగు నీదేహము విష్ణులోక మెనయును దనయా! ౪౯౪
క॥ చాతుర్మాస్యమునఁ దిలాన్వీతామలకోపనీత బిల్వదళాంచ
త్పూతోదకములతోడను స్నాతుండగు జనుని దోషజాతము లడఁగున్. ౪౯౫

గంగాస్నానఫలము.

క॥ ఏజలములు కడకేనియుఁ దాఁజని గంగేయమనుచుఁ దలఁచినమాత్రన్
సాజంబుగ నగు నది గంగాజల మట స్నానవిధిని గావింపనగున్. ౪౯౬
ఆ॥ గంగగూడ విష్ణు కాలిబొట్టనవేళ్ల నుండు. నద్ది కొలలఁ జెందునెపుడు.
నందులోన మఱియు నట్లు చాతుర్మాస్యముననుబాపహంత్రి మునివరేణ్య!
క॥ స్మరియింపఁబడుచు విష్ణువు హరియించును వేలకొలల. నటుగావునఁ ద
చ్చరణోదకంబు శిరమున ధరియించుట శివ. మతండు తాఁగూర్కునెడన్
క॥ చాతుర్మాస్యంబునఁ దత్పీతాంబరుఁ డుదకమందుఁ బ్రీతిని మను. న
ట్లాతని తేజముచే సము పేతం బదితీర్థమగుచుఁ బేర్కొనఁబడెడిన్. ౪౯౯
ఆ॥ అట్టి దాన స్నానమవ్విష్ణునామపారాయణంబు నగు మహాఫలములు.
దేవు నిద్రవేళ దేవత్వమే యిచ్చు నవ్వి యాచరితములైనయెడల. ౫౦౦

ఉ॥ స్నానముసేయకుండ నెవి సల్పిన నౌనవి నిష్ఫలంబు. ల
వ్వానిని రాక్షసాధములె వచ్చి గ్రహించుచుందు రిబ్బిమై.
స్నానము సత్యదంబును. సనాతనధర్మము. దాన ముక్తుఁడై
మానవుఁ డెన్నడుఙ్ మరల మగ్నుఁడుగాఁడు భవాబ్ధిలోపలఙ్. ౧౦౧
మ॥ ఎవ రధ్యాత్మ మెఱింగి పుణ్యతములై యిద్ధాత్రి వర్తింతురో
యెవ రామ్నాయ తదంగము ల్సదివి యెంతేఁ గీర్తి నార్జింతురో
యెవ రెవ్వా రెవి యాచ్న చేసినను న వ్వీఁజాలియుందో రొయామి
ప్రవరా! వారికి శుద్ధి స్నానముననే ప్రాప్తించుచుండుం జుమీ. ౧౦౨
ఆ॥ స్నాతునోడలుసొచ్చి సకలక్రియాకలాపముల ఫలదుఁడగును బద్మనాభుఁ.
డట్లుగాన స్నాన మమరసంతుష్టికిం గలుషహరణమునకుఁ గార్య మెపుడు.
తే॥ గ్రహణమువినాఁగ నది నిశాకాలమునను సంధ్యలందును గూడదు సంయమీంద్ర!
కూడ దుష్ణోదకంబునంగూడఁ గాన నొనర దటువంటిస్నానంబులను విశుద్ధి.
ఆ॥ సూర్యదర్శనమున శుద్ధి సమస్తకర్మముల విహిత. మందుమఱియు హరి శ
యించు నాల్గునెలలు నేర్పడు జలశుద్ధి యమరముని వరేణ్య! యార్యగణ్య!
క॥ సలిలస్నానాశక్తులు బలుమంత్రస్నానముననొ భస్మస్నానా
మలవిష్ణుపాదజలములవలననొ శుద్ధంబుసేయవలయును దనువుఙ్. ౧౦౬
ఆ॥ క్షేత్రతీర్థనదుల శ్రీనాథుముందఱ స్నాతుఁడైనవాఁడు పూతుఁడగును.
హరి పరుండియున్నయపుడు విశేషించి శుద్ధదేహుఁడగునుజూ యతండు. ౧౦౭

—♦ చాతుర్మాస్య నియమవిధి. ♦—

శా॥ చాతుర్మాస్యమునందు స్నాతుఁడయి తత్స్నానావసానంబునఙ్
బూతాత్మం బితృతర్పణంబు సలుపం బుణ్యం బనంతంబు. ద్వి
స్రోతస్విన్యమలాంబుసంగమమునఙ్ సుస్నాతుఁడై దేవతా
వ్రాతంబుం బితృవర్గముం దనుపు నవ్వాఁడుఙ్ మహాపుణ్యుఁడౌ. ౧౦౮
కం॥ గోవిందస్మరణంబును గావించి యొనర్పనగు సుకర్మము లెల్లఙ్.
దేవ పితృమనుష్యావళి కీవిధమగు తృప్తిదం బిఁకేమనవలయుఙ్. ౧౦౯
కం॥ చాతుర్మాస్యను ధర్మాన్వితంబగు శ్రద్ధతోడ నిఖిలక్రియలఙ్
ధూతాఘులగుటకై స్మృతిపూతంబులుగాఁగఁ జేయఁబోలును దనయా! ౧౧౦
సీ॥ అవనీసురులయెడ నతిభక్తిననికియు సత్పురుషులతోడి సంగమంబు
గురుజనంబులుగోరు కోర్కె తీర్చుటయును దైవతనివహ సంతర్పణంబు
గోవులపై భక్తి గోప్రదానంబును వీతిహోత్రమునందు వేల్చుటయును
సనృతంబులాడమి యామ్నాయపాఠంబు దాతృత్వమందలి తత్పరతయు
సంతతమును ధర్మసాధనసత్కార్యములు తలంపనందు మురవిరోధి
నిదురవోవుపట్ల నియమబద్ధంబుగా వీనిఁ జేయు టెంతయేని లెస్స” ౧౧౧

వ॥ అని యిట్లు నడుగుటయు నారదుండు

కం॥ "నియమంబన నెట్టువంటిది ? నియమంబున నేమిఫలము నిర్ణీతం ? బా
నియమము పట్టుటవలనను దయ యెవ్విధిఁగలుగు హరికిఁ ? దండ్రీ ! చెప్పుమా "

వ॥ అని యడుగుటయు వెండియు బ్రహ్మదేవుండిట్లనియె.

ఆ॥ " చక్షురాది వివిధసత్క్రియలందును బూనవలయు నియమమును బుధుండు.
తత్ప్రయోగమునను దద్దయు సుఖమున్న దవనిజనుల కో మహర్షి వర్య ! ౧౧౧

కం॥ అది యరిషడ్వర్గహరం బది బహిరరినిగ్రహంబు నది యధ్యాత్మ
ప్రద. మఖిలసౌఖ్యములకుం బదమది. యవ్విష్ణుదేవు పరమపదంబున్.

ఆ॥ అది వివేకరూపమగు క్షమాసత్యాది సకలగుణములకును స్థానభూత.
మది యొనర్చువాఁడు యజ్ఞాదు లొనరించినట్టివాఁడునగును యమివరేణ్య !

కం॥ అది యెవనిచేతఁ జక్కఁగ విదితంబగుచుండు వాని వెనుకటివారున్
విదితంబు సేసికొనియెద రది యొక త్రుటిఁజేయు భస్మమగుఁ బ్రాగఘముల్

ఆ॥ ఆకలియును దప్పి యాదిగాఁగల శ్రమ సంహరించు నియమసంయుతునకు
నెపుడు నియమియైన నీతండు యోగియే యగు. విశేషమందు హరి పరుండ

కం॥ చాతుర్మాస్యను నేనరుచేతం దమి యోగ మభ్యసింపంబడదో
యాతని చేతులలోపలి పూతసుధాపాత్రి జాఱి భువిఁ బడినదగున్. ౧౨౦

ఆ॥ ఎల్ల కోరికెలను నెప్పుడుం గోరెడి మనసు చిక్కఁబట్టు మనుజవర్య
జ్ఞానమోక్షములకు ఘనమైనహేతువు మనసెయగును జుమ్ము మౌనివర్య ! ౧౨౧

క॥ మనమును నియమించుటకై యనయముఁ బ్రిజ్ఞాయుతుండు యత్నింపనగున్.
మనము సుగృహీతమగుచోఁ దనయా ! జ్ఞానాప్తియగును దథ్యమ్మిదియూ. ౧౨౨

ఆ॥ వారివలననుండి వహ్ని విధంబునం దన్మనంబు క్షమను దద్దగాఁ బ్రిహ్య.
మొక్కక్షమనె సకల ముక్తంబు నియమంబు బుధులచేత ననుఁగుఁబుత్రి ! వింటె.

క॥ సత్యంబె పరమధర్మము. సత్యంబే పరమతపము జనతతి కెపుడున్.
సత్యమె పరమజ్ఞానము. సత్యముననె ధర్మమెల్ల స్థాపితమయ్యెన్. ౧౨౪

తే॥ ధర్మమూల మహింసయు. దాని మనసుచేతఁ జింతనసేయుచుఁ జేఁతచేత
వాక్కుచేతనుగూడ నీవై ఖరిగనె యాచరింపంగవలె నారదా! మనుజుఁడు.

క॥ పరధనహరణము చౌర్యము. నరు లది వర్జింపవలయు నారద ! యెపుడున్.
మఱియుం జాతుర్మాస్యను సురభూసురధనమువంకఁ జూడఁదగదుచూ.

పృథ్వి॥ అకృత్యకరణం బనర్హము మునీ సదా ! యేరికిన్.
నికృష్టమగు చైదము ల్మైఅపనట్టివాఁడేఁ జుమీ
పరిష్కృష్టుఁడును బ్రాజ్ఞుఁడుం బరమయోగి ప్రిజ్ఞాకీయున్
వికారపు టహంకృతిన్ వెడలదొబ్బువాఁడేనియున్. ౧౨౭

పృథ్వి॥ అహంకృతి శరీరమం దగు విషంబు మర్త్యాళి కో
యహీన! యటుగాన నయ్యది విసర్జనీయంబుమా.
యహీనశయనంబునన్ హరి పరున్నయట్లైన న
య్యహంకృతికిఁ జిత్తమం దయనమీయరా దెంతయున్. ౯౨౭

క॥ ఆశారాహిత్యంబున ధీశాలి జితక్రుధుండు ధిక్కృతలోభుం
డైశుద్ధిగనుడుఁ గలుషము లాశాంతుని యొడలు విడిచి యవలకునడచున్ ౯౨౮

క॥ శమరూపమిత్రసాహాయ్యముచే జితమానమోహుఁడగునది. మఱియా
శమము విచారంబున గ్రాహ్యము. సంతోషమున దాని నార్జింపవలెన్.

క॥ మాత్సర్యంబును బుజాతను వత్సా! నియమింపఁజూడవలయునుజుమి. యే
తత్సర్వ మెవఁడుచేసెడుఁ దత్సజ్జనతల్లజుండు తా మునివరుఁడౌ. ౯౩౦

క॥ చాతుర్మాస్యమున దయోపేతుండై వర్తిలుటయె పృథుధర్మమగున్.
భూతద్రోహ మధర్మం. బేతత్కృతి వర్జ్య మెల్లయావుల నెపుడున్. ౯౩౨

క॥ ఇది పాపసహస్రములకు మొదటికతంబని మనీషిముఖ్యు లనుదు. ర
య్యది కతముగ భూతదయను మదిలో నూనంగవలయు మనుజులు కడఁకన్.

ఆ॥ సర్వభూతములకు స్వాంతంబునందుండు సంతతంబుఁ దా ననంతుఁ. డట్టి
వాని నవమతించువాఁడు భూతద్రోహియగుట కేమిసంశయంబుగలదు? ౯౩౪

క॥ ఏధర్మంబున దయ మన దాధర్మముదూషితంబ. యద్దానివినా
సాధించు జ్ఞానవిజ్ఞానాధీనంబైనధర్మ మన లే దింకన్. ౯౩౫

ఆ॥ అట్లుగాన సేవ్య మఖిలాత్మభావంబుచే దయాభిధాన మాదిధర్మ
మహారహంబుగూడ. నందుఁ జాతుర్మాస్యమునను మఱియు సేవ్య మనఁగుఁగొడుక!

—• చాతుర్మాస్యయందుఁ జేయఁదగినదానములు. •—

ఆ॥ సర్వధర్మములను సర్వదా యార్యులు దానధర్మమే ప్రధానమందు.
రందు హరి పరుండునపుడైన బ్రహ్మత్వకారణంబు దానకర్మ మవని. ౯౩౭

క॥ అన్నా నారద! కోవిదు "లన్నం బ్రహ్మస్వరూప"మని యందురికదే.
యెన్నఁగఁ బంచప్రాణము లన్నంబునయందె యుండు నటుగాన నరుల్.

ఆ॥ అన్న ముదక మిచ్చునది. యన్నదాత యక్షయ్యసుఖమువొందు. సలిలదాత
యును నదేవిధముగ నొందు. నన్నోదకదానసమము లేదు ధర మఱొకటి.

సీ॥ వజ్రవైడూర్యాది వరవర్ణనీయమహా గమణీయతర మణిరత్నములయు
మెలియుం గిలియు లేక మిక్కిలి యొప్పునై బహుభంగులంగ్రాలు పగడములయు
భూషణనిర్మాణమున కనుకూలమహా కడుమంచి వెండిబంగారములయు
క్షౌమ రాంకవముఖాచ్ఛాదనంబులయును నీదృశంబులెయ్యైన యితరములయు

దానములను నన్నదానంబు మిన్న. యన్నోదకముల యాలయుం బ్రదాన
ములును వేదపాఠమును హోమమును మహాఫలము లచ్యుతుండు పండునపుడు.

కం॥ వైకుంఠుఁగూడి సతతము వైకుంఠములో వసింప వాంఛించెడిచో
వీఁకం గలుషక్షయమునకై కేశవశయనవేళ నన్నంబిడనా.

తే॥ వేయి జన్మంబులకునైన విబుధవరాని ! పెట్టనిది పట్టఁడన్నముం బుట్టదిలను.
గాన నన్నప్రదానంబుకతన సకలజంతువులుఁగూడ మిక్కిలి సంతసించు. ౫౪౨

క॥ దేవతలుం గాంక్షింతురు భావములం దన్నదానపరు నెల్లపుడున్.
దేవర్షి ! మదుదీరిత మీవచనము నిజము నిజ మిఁకేమనవలయున్. ౫౪౩

ఆ॥ వజ్రమిశ్రితముగ వైవంగవలయుఁ బాత్రముల నాజ్య మన్నదానవేళ.
హరిపరుండియున్నతఁడె వజ్రదాతయావాఁడు వేల్పెకాని కాఁడు నరుఁడు. ౫౪౪

ఆ॥ గురువులకును భూమిసురులకు భోజన మాజ్యదాన సత్క్రియలను శ్రద్ధ.
హరి పరుండియున్నతఁడె నాచరించెడివాఁడు వేల్పెకాని కాఁడు నరుఁడు. ౫౪౫

సీ॥ ఆత్మీయవర్ణాశ్రమాచార సరణికిం దగురీతినుండు సద్ధర్మములును
శ్రీవత్సలాంఛనదేవసంబంధమై స్వాంతమాకర్షించు సత్కథలును
సురభూమిసురగురు సరిదకూపార తీర్థక్షేత్రముఖర సద్దర్శనములు
నియమితంబైనట్టి నిఖిలేంద్రియములచేఁ జేయంగఁబడెడి సత్సేవనములు
దానశీలతయును దైత్యారిపూజయు సురల ననుకరించు జ్ఞులకుఁదప్పఁ
బ్రజలకెల్ల దుర్లభములు చాతుర్మాస్యసమయములను వినుము సంయమీంద్ర !

క॥ పితృదేవతలంగూరిచి క్షితిఁ జాతుర్మాస్యయందు క్షితిదేవులకున్
గృతమైన యన్నదానము పితృలోకంబునకుఁ బనుచుఁ బృథుకల్మషనేన్.

ఆ॥ చీమయేని యెవనిధామంబునుండి తా భోజ్యమును గ్రహించిపోవు వాని
యన్నదానమునను నఖిలదేవతలును దృప్తులగుచుఁ గోర్కి తీర్చుచుండ్రు.

క॥ చాతుర్మాస్యంబునఁ గడుఁబ్రీతిని మజ్జిగయుఁ బాలుఁ బెరుగును మర్త్య
వ్రాతంబునకుం బోసెడి యాతండు మహాఫలంబు నందుం దనయా ! ౫౪౯

ఆ॥ జననకాలమందుఁ జక్రగం బిండంబు దేనిచేత బద్ధమైనదియొ
దానిదాన మర్హతమము. శాకప్రదాతయును నరకమునకుఁ దాను జనఁడు. ౫౫౦

ఆ॥ బట్టలిచ్చువాఁడు ప్రళయాంబువఱకును సోమలోకమందు సుఖముగాంచుఁ.
దక్కప్రతిమలకును దగుపుష్పవస్త్రంబు లిడిన సంతు నష్టినెనయకుండు. ౫౫౧

ఆ॥ చందనాగురులను జక్రి పరున్నచో ధూపమిడినయట్టి యాపురుషుఁడు
పుత్రపౌత్రసహితముగ విష్ణురూపుండు కాఁగలాఁడిఁకేమి గావలయును. ౫౫౨

ఆ॥ హరిపరుండియుండ నామ్నాయవేత్తయౌ విప్రుచేత ఫలము పెట్టువాఁడు
శయ్యనిచ్చువాఁడు జమువీడుఁజూడరు. తిలలొసంగిఁ బుట్ట రిలను మరల. ౫౫౩

ఆ॥ విష్ణుఁ బ్రీతుఁ జేయ విద్యను గోవును భూమి నిచ్చునట్టి పురుషవరుఁడు
తనదు పూర్వికులను దరియింపఁజేసెడు. యవదుఁ డింద్రలోక మందఁగలఁడు.

ఆ॥ అనలమందు హోమ మవనీసురాళికి దాన మర్చనంబు ధేనువులకు
ననయముం బొనర్పనగును. జాతుర్మాస్యమున విశేషముగను బొనరుమనది.

సీ॥ మంచిపాకములోన దించంగఁబడినదై యెంతయుం దివ్యనా నెత్తిబెల్ల
నుపగతమాలిన్యమగుచు నగ్గలమును దనరారునట్టి సంద్రంపుటుప్పు
పాకంబునకుఁ గడుం బకిశవచ్చెడిరీతి నూత్నసంసిద్ధమౌ నుపులనూనె
అత్యంతమధురంబు నద్యతనంబునై పొలుపొందునటువంటి పుట్టతేనె
నగరుగలిగిన రుచ్యంపు వస్తువులు తిలాన్నమే దేవతంగూర్చి యర్పితంబు
లగునో యాదేవతాలోకము గుతియించి చనును దద్దాత కలహభోజనమునీంద్ర !

ఆ॥ దానపాత్రమగుచుఁ దనరు చాతుర్మాస్య వచ్చివెళ్ళిపోవునటుఁగూడ
వసుమతీసురునకు వాగ్దత్త మీకున్నఁ దొంటిసుకృతమెల్ల మంటఁగలయు.

ఆ॥ వడ్డిపెరుఁగుచుండు వాగ్దత్తమైన ద్రవ్యమున కహరహంబు. నట్లుగాన
నించుకేని శీఘ్రమీనున్నదాని వాగ్దత్తమాచరింపఁ దగదు తగదు. ౫౫౯

ఆ॥ మోహసహితుఁడగుచు ముం దిత్తునన్నాఁడాదిగాఁగ నిచ్చునంతవఱకుఁ
బెరుఁగుఁ గోటిరెట్లు సరిగఁ. జాతుర్మాస్య నంతకంటె దశగుణాధికమగు.

తే॥ అట్టిదాతలు పదునల్గురైన యింద్రులరుగువఱకును నరకంబు నందుఁబడుదు.
రట్లుగావున వాగ్దత్తమర్పణీయ మాలసింపక నరులచే యమివరేణ్య ! ౫౬౦

తే॥ ఒకరికొసఁగినదాని వేఱొకరి కొసఁగరా. దొసంగియు హరియింపరాదు మరల.
దత్తమైనట్టిదియును వాగ్దత్తమైనయట్టిదియుఁ దుల్యములెయుగు నరసిచూడ. ౫౬౧

సీ॥ స్వాధ్యాయ పఠనాదిసత్కార్యకరులకుఁ గరమిష్టమైన యాస్తరణములును
నూత్నాసనంబులై చూచుట కింపయి లలివహించుచునుండు కలశములును
బలుప్రకారంబులో పాకము ల్గావింప బహ్వనుకూలమౌ భాండములును
సంధ్యారుణద్యుతిం జాల దీప్తంబులౌ పావనతమ తామ్రపాత్రములును
శక్తికొలఁది నీయఁజనును జాతుర్మాస్యమున మహీసురులకు మునివరేణ్య !
తన్నుఁ బూర్వజులను దద్దాత విడిపించు వృజినవితతినుండి వేగముగను. ౫౬౨

సీ॥ అవయవసౌష్ఠవం బగ్గలంబుగఁగల్గి వత్ససంయుక్తమై వఱలుసావు
నుష్పపండెడి వట్టియూషరక్షేత్రంబు వంటిదిగానట్టి పంటవలఁతి
నూనె మిక్కిలివెళ్ళునువుధాన్యములచేతఁ బూరింపఁబడియున్న చారుపాత్రి
చమురును వత్తులు సంపూర్ణముగఁగల్గి బలుగంటువిధమున వెలుఁగుదివ్వె
విశ్వకర్త గోప్త విశ్వఫలప్రదుం డైన శౌరి ప్రీతుఁడగుటపొంటె !
నవనిసురున కొసఁగునతఁడు ఋణత్రయమునను దప్పకుండ ముక్తుఁడగును. ౫౬౩

౯ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీ

౧౦ చిక్కరాజు మట్టుపల్లిరావుగారు, చెల్లకట్టినస్పెక్టరు, పత్తిపాడు

౧౧ నారాయణరావుగారు, దాతారుపల్లి

౧౨ రంగరాజు గోపాలకిషన్‌రావు దేశముఖుగారు

౧౩ జూలూరి వెంకటరత్నంపంతులుగారు, గుంటూరుపురం.

౧౪ భాస్కరరాయని వెంకట రామయ్యగారు, వంగపల్లి

౧౫ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంటు, కాకినాడ

౧౬ బేలూరి రామన్నగుప్తగారు, సదాశివునిపేట

౧౭ రాచూరి సుబ్బయ్యగారు - శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధమంత్రి

౧౮ ఘంటంభట్లగారి వెంకటభుజంగముగారు - ముసలాపురం

౧౯ దండు గుండేరావుగారు, కరణము - ముసలాపురం

౨౦ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు. పటేలు - ముసలాపురం

౨౧ కప్పగంతు సుబ్బారావుగారు - పోలీసు సబిన్‌స్పెక్టరు - కొమ్మాలపాడు.

౨౨ రంగావఝ్ఝల రంగయ్యగారు, నర్సారావుపేట

౨౩ మండ చినవెంకయ్యగారు, దండమూడి.

౨౪ శ్యామాపంతుల గోపాలరావుగారు - హైదరాబాద్.

౨౫ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యుల అయ్యవార్లంగారు - శాతాపురం.

౨౬ కన్నయ్యగారిసంగయ్యగారు-ముసలాపురం

౨౭ చక్కిలం పాపయ్యగారు-ముసలాపురం

౨౮ తాళ్లవెలిమ లింగన్న మొకద్దంగారు-గడీపెద్దాపురం

౨౯ కిషన్‌రావు దేశపాండ్యాగారు తాళ్లపల్లి

౩౦ వెంకటరాజయ్య, మక్తేదారుగారు - సీతారాంపురం

౩౧ సుబ్బారెడ్డి దేశముఖుగారు, క్షీరసాగరం.

౩౨ కుంటుపల్లి రామారావుగారు, సంగెం

౩౩ చివుకుల శ్రీరామశర్మగారు- నాగులుప్పలపాడు

౩౪ రాయచూరి బండేరావుగారు, అయినాపురం.

౩౫ గజవాడ వెంకటాచార్యులుగారు, అల్లాదుర్గము

౩౬ కాకిరాల రామచంద్రయ్యగారు, మముదాపురము

౩౭ లక్ష్మీనారాయణ గౌడు సెట్టిగారు, అందోలు

౩౮ కొండంభట్లగారి వెంకన్న గారు. గుమ్మడిదల

౩౯ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి దేశముఖుగార్లు-నారాయణపురం

౪౦ చెన్నూరి నరసింహారావు దేశపాండ్యాగారు-షెదపీను.

౪౧ కందాళం కేశవాచార్యులుగారు-కిచ్చన్నపల్లె.

౪౨ కుంటుపల్లి అమృతరావుగారు-సంగెం.

౪౩ మొసలి పాపిరెడ్డి మొకద్దంగారు-కొమ్మేపల్లె.

౪౪ మాణిక్యంగారి బాలచంద్రయ్యగారు-హైదరాబాద.

౪౫ చేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.

అభినవసరస్వతి

సంపాదకుఁడు — నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును ప్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 3—0—0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	కరిణీకాంగారిణి [పూరి వీరభద్రకవి]	...	0	4	0
2	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
3	కంసవధ నాటకము	...	0	8	0
4	అలంకారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)		0	4	0
5	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
6	నీతిగీతులు (సుమతిశతకమునకు సంస్కృతము)	...	0	2	0
7	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
8	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
9	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి)	...	0	4	0
10	సంగదోషము	...	0	3	0
11	అస్పృశ్యతానివారణ ఖండనము (మల్లాది రామకృష్ణచయనులుగారు)		0	8	0
12	వత్సలనీతిశతకము	...	0	1	0
13	నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము)		0	3	0
14	పశ్యశబ్దవిచారము	...	0	2	0
15	పురశ్చరణము	...	0	2	0
16	శంతనురాజచరిత్ర	...	0	14	0
17	వర్ణవ్యవస్థ	...	0	4	0
18	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
19	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
20	అభినవశాకుంతల నాటకము	...	0	8	0
21	సూతసంహితా-ఆంధ్రము	...	2	0	0
22	స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము)		1	0	0
23	డిటో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
24	డిటో నాగరఖండము (3 సంపుటము)		1	8	0
25	భారతీయప్రబోధము (పిడుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
26	ధర్మనిర్ణయము.		0	4	0
27	భారతకథాతత్త్వనిర్ణయము (మల్లాదిరామకృష్ణవిద్వచ్చయనులుగారు)		0	4	0

అభినవసరస్వతీ కార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరు జిల్లా.